

లండన్ మేడమ్ టుస్సాడ్స్‌లో రామ్ చరణ్ మైనపు విగ్రహం

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103

సంపుటి - 2 సంచిక -66 ఆదివారం 11 మే 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# కాల్పుల విరమణ ఉల్లంఘన

- శనివారం సాయంత్రం కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘన
- గత కొన్ని గంటలుగా పలుమార్లు ఒప్పందానికి తూట్లు పొడిచిన పాకిస్థాన్
- భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తీవ్ర ప్రకటన
- భారత సాయుధ బలగాలు తగిన రీతిలో స్పందిస్తున్నాయని వెల్లడి
- ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని పాక్‌కు భారత్ పిలుపు
- ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామని భారత్ హెచ్చరిక
- భారత్ హెచ్చరికలతో బెంబేలెత్తిన పాక్ పాలకులు
- కాల్పుల విరమణకు అమెరికాతో మధ్యవర్తిత్వం
- చేసేది లేక కాళ్లబేరానికి వచ్చిన పాక్ పాలకులు
- పరిమిత దాడులతో సైనికి శక్తిని చాటిన భారత్
- ట్రంప్ విజ్ఞప్తిని అంగీకరించిన భారత్





## ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాకిస్థాన్.. తీవ్రంగా స్పందించిన భారత్

న్యూఢిల్లీ, **మే10(జర్నలిస్ట్ వార్త):** భారతదేశం, పాకిస్థాన్ మధ్య కుదిరిన ఒక అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోందని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఆరోపించారు. రాత్రి 11 గంటలకు కొద్దిసేపటి ముందు ఆయన ఒక సంక్షిప్త మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. పాకిస్థాన్ చర్యలకు భారత సాయుధ దళాలు తగిన రీతిలో బదులిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు."గత కొన్ని గంటలుగా, ఈ సాయంత్రం మనం కుదుర్చుకున్న అవగాహనను పాకిస్థాన్ పదేపదే ఉల్లంఘిస్తోంది," అని విక్రమ్ మిస్రీ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని ఆయన అన్నారు. "ఇది ఈరోజు ముందుగా కుదిరిన అవగాహనను పూర్తిగా ఉల్లంఘించడమే," అని ఆయన నొక్కి చెప్పారు. ఇరు దేశాల మధ్య సయోధ్యకు ఈ పరిణామాలు విఘాతం కలిగిస్తాయని ఆయన పరోక్షంగా సూచించారు.భారత సాయుధ దళాలు పాకిస్థాన్ వైపు నుంచి జరుగుతున్న ఈ ఉల్లంఘనలకు "తగిన రీతిలో సమాధానం ఇస్తున్నాయని" మిస్రీ తెలిపారు. సరిహద్దుల్లో శాంతిని కాపాడేందుకు భారత్ కట్టుబడి ఉందని, అయితే తమ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేసారు. "ఈ ఉల్లంఘనలను తక్షణమే సరిదిద్దాలని పాకిస్థాన్‌కు పిలుపునిస్తున్నాము," అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

విక్రమ్ మిశ్రీ చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, హెచ్చరికలపై పాకిస్థాన్ నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక స్పందన వెలువడలేదు. ఈ తాజా పరిణామాలతో ఇరు దేశాల మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

మిగతా 2లో

## భవిష్యత్తులో ఉగ్రదాడిని యుద్ధ చర్యగానే

### పరిగణిస్తామని భారత్ హెచ్చరిక

పాక్‌తో కాల్పుల విరమణ షరతులతో కూడినదే...

సింధు జలాలపై వెనక్కి తగ్గని భారత్!

పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం షరతులతో కూడుకున్నదని ప్రభుత్వ వర్గాల వెల్లడి

సింధు జలాల ఒప్పందం నిలిపివేత సహా దౌత్యపరమైన చర్యలు యథాతథం



న్యూఢిల్లీ, **మే10(జర్నలిస్ట్ వార్త):** భారతదేశ భద్రతా విధానంలో ఒక చారిత్రాత్మక మార్పు చోటుచేసుకుంది. భవిష్యత్తులో దేశ భూభాగంపై జరిగే ఎలాంటి ఉగ్రవాద చర్యలనైనా ఇకపై 'యుద్ధ చర్య'గానే పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి, దానికి ప్రతిగా కొనసాగుతున్న 'ఆపరేషన్ సింధూర్' నేపథ్యంలో, ముఖ్యంగా పాకిస్థాన్‌కు ఇది ఒక స్పష్టమైన హెచ్చరిక అని ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు ఐఏఎన్ఎస్‌కు తెలిపాయి.భవిష్యత్ ఉగ్రదాడులను యుద్ధ చర్యలుగా పరిగణించాలన్న ఈ నిర్ణయంతో, దశాబ్దాలుగా భారత్ అనుసరిస్తున్న 'వ్యూహాత్మక సంయమనం' అనే విధానానికి స్వస్తి పలికినట్లయింది. "ఇది కేవలం భద్రతాపరమైన మార్పు మాత్రమే కాదు, ఉగ్రదాడులను ఇకపై భారత్ విడివిడి ఘటనలుగా పరిగణించబోదని ప్రపంచానికి ఇస్తున్న సంకేతం" అని ప్రభుత్వ వర్గాలు ఐఏఎన్ఎస్‌కు వివరించాయి.

మిగతా 2లో

## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

-బహీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు



2లో.

## మూడు రోజులు వర్షాలు



**హైదరాబాద్, మే10(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రానున్న మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 కిలోమీటర్ల నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రెండు రోజులు గంటకు 40 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

## దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకం..

అశ్వారావుపేట మండల కేంద్రంలో బహిరంగ సభలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



2లో.



## ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్

కర్రెగుట్టల నుంచి కేంద్ర బలగాలువెనక్కి

ఇప్పటికే హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ

గ్రామాలు భారత్, పాక్ కాల్పులవిరమణతో డైలమా

5లో.

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

### జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం

250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన

ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్

**హైదరాబాద్, మే10(జర్నలిస్ట్ వార్త):** నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం

మిగతా 2లో





# కాల్పుల విరమణ ఉల్లంఘన





**న్యూఢిల్లీ,, మే10(జర్నలిస్ట్ వార్త):** దెబ్బకు దిమ్మ తిరిగింది. నడ్డి విరిగి..నడవలేని పరిస్థితుల్లో పాకిస్తాప్ కాళ్లబేరానికి వచ్చింది. నేరుగా భారత్ కాళ్లనే పట్టుకున్నా...కాదనడంతో అమెరికాను ఆశ్రయించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో చెప్పించింది.ఐదు రోజుల్లోనే పాక్ ఇక ముందుకు అడుగు వేయలేని దుస్థితికి చేరింది. భారత రక్షణ దళాల దెబ్బకు పాక్ కోలుకోలేని దెబ్బతింది. ఇక యుద్దంకాదుకదా...భారత సైన్యం ముందు నిలబడలేని దుస్థితికి వచ్చింది. ఈ క్రమంలో యుద్ధం వద్దంటూ కాళ్లావేళ్లా పడింది. మరోవైపు ప్రతీ ఉగ్రదాడిని యుద్ధచర్యగానే పరిగణిస్తామని శనివారం భారత్ చేసిన ప్రటకనతో వణికిపోయింది. మరోవైపు బలూచీస్థాన్ స్వతంత్రం ప్రకటించకుంది. ఈ క్రమంలో భారత్‌తో తలపడలేని పరిస్థితిలో చేతులెత్తేసింది. ఇప్పటికే చేయాల్సిన నష్టం చేసిన భారత్ కూడా ...కాల్పుల విరమణకు సరేనంది. అయితే..షరతలు వర్తిస్తాయని తేల్చిచెప్పేసింది. ఈ క్రమంలో విదేశాంగ మంత్రి జై శంకర్ కాల్పుల విరమణ ప్రకటిస్తూ ట్వీట్ చేశారు. మొత్తంగా పహల్గామ్ ఊచకోత తరవాత..పివోకెలో ఉగ్ర శిబిరాలపై దాడితో పాక్ దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయ్యింది. తామేమీ తక్కువ తినలేదని బీరాలకు పోయి యుద్దానికి కాలు దువ్వింది. గత బుధవారం భారత్ ఉగ్రశిబిరాలను ధ్వంసం చేయగానే ..పాక్ యుద్దానికే దిగింది. దీంతో భారత్ తన దెబ్బ ఎలావుంటుందో రుచి చూపింది. ఈ దెబ్బకే దిమ్మతిరిగిన పాక్ చేతులెత్తేసింది. ఇప్పటికే అక్కడి ఎంపిలు పాక్‌ను దమ్మెత్తి పోశారు. యుద్దం చేయలేమని హెచ్చరించారు. వినకుండా ఆర్మీ చీఫ్ మునీర్ ఒత్తిడితో కాలుదువ్వి...కాళ్లు విరగొట్టుకుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా భారత్-పాక్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడింది. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి ఇవి అమల్లోకి వచ్చినట్లు తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్-పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని ప్రకటించారు. శనివారం సాయంత్రం భారత విదేశాంగశాఖ ప్రతినిధి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. మధ్యాహ్నం 3.35 గంటలకు ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయి. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారు. సాయంత్రం 5గంటల నుంచి ఇది అమల్లోకి వచ్చింది. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుంది. వీటికి సంబంధించి ఇరుదేశాల సైన్యానికి తగిన ఆదేశాలు వెళ్లాయి. ఈ నెల 12న సాయంత్రం డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ వెల్లడిం చారు. ఇరు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణపై విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ ఎక్స్ వేదికగా స్పందించారు. కాల్పుల విరమణ, సైనిక చర్యలను నిలిపివేయడంపై భారత్, పాక్ ఈ రోజు ఓ అవగాహనకు వచ్చాయన్నారు. ఉగ్రవాదం విషయంలో మాత్రం భారత్ తన రాజీలేని వైఖరిని కొనసాగి స్తుందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడితో కయ్యానికి కాలుదువ్విన పాకిస్తాన్ ఇప్పుడు భారత్ కన్నెర్ర చేయడంతో దిగ్గుతోచని పరిస్థితుల్లో పడింది. ఓవైపు ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందంటూ ప్రపంచ దేశాల ముంగిట రుణాల కోసం వెంపర్లాడుతూ, ఉద్రిక్తతలు తగ్గించేందుకు ముందుగా భారత్ చొరవ తీసుకోవా లంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. మరోవైపు, సొంత పౌరుల ప్రాణాలు బలపెట్టేందుకు నిస్సిగ్గుగా సిద్ధమవుతోంది. పాకిస్తాన్ దాడుల విషయంలో కేవలం ప్రతిసారీ మౌనంతో సాధ్యపడదని భారత్ ఇటీవల దాడులతో నిరూపించింది. ఈ క్రమంలోనే భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. భారత్, తన శక్తిని మౌనంగా చూపించకుండా, స్పష్టంగా వ్యూహాత్మకంగా పాకిస్తాన్ దురుద్దేశాలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ప్రతిస్పందనతో పాక్ చివరికి వెనక్కి తగ్గింది. అమెరికా మధ్యవర్తిత్వంతో, కాల్పుల విరమణ ఒప్పందానికి భారత్ అంగీకరించింది. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం ఈ పరిస్థితులకు ముగింపు లభించింది. అయితే శాంతి అంటే బలహీనత మాత్రమే కాదు. అది సమర్థత, స్థిరత్వం, దేశ ప్రజల పట్ల నిబద్ధత గురించి ఆలోచించి తీసుకున్న నిర్ణయమని చెప్పవచ్చు. ఈ పరిణామం శాంతిని నిలుపు కోవడంతోపాటు సైనిక శక్తి ఎలా ఉపయోగిస్తుందో భారత్ మరోసారి పాకిస్తాన్ సహా అనేక దేశాలకు చూపించింది. ఈ క్రమంలో ఇరు దేశాల ప్రజల ప్రాణాల గురించి ఆలోచించిన భారత్ చివరకు శాంతి విధానానికి సమ్మతించింది. భారత్‌పై ఇటీవల పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఆ దేశ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ తాజాగా మరోసారి తన నీచ బుద్ధిని, చేతకానితనాన్ని చాటుకున్నారు. ఇందుకు నిస్సిగ్గుగా పార్లమెంటును వేదికగా చేసుకున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే మదర్సాలలో చదువుకునే విద్యార్థులను రెండవ రక్షణ కవచంగా ఉపయోగిస్తామని ఖవాజా ఆసిఫ్ పార్లమెంటులో ప్రకటించారు. అయితే భారతదేశం ప్రతీకార చర్యతో పాకిస్థాన్ పూర్తిగా భయపడింది. మధ్యవర్తిత్వం కోసం అమెరికాను ఆశ్రయించింది. అమెరికా భారత్- పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించింది. పాకిస్థాన్ కాల్పుల విరమణకు అంగీకరించింది. భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు.. కాల్పుల విరమణకు భారత్-పాక్ అంగీకరించాయి.. భారత్-పాకిస్థాన్ మధ్య మధ్యవర్తిత్వం వహించాం.. రాత్రంతా భారత్-పాకిస్థాన్‌లతో చర్చలు జరిగాయి.. రెండు దేశాలకు నా అభినందనలు.. తక్షణమే కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. అయితే పాక్ గతచరిత్ర చూస్తే ఏనాడు కాల్పుల విరమణను పాటించలేదు. ఇప్పుడు ఎలా అంగీకరిస్తారన్నది చూడాలి.

## భవిష్యత్తులో ఉగ్రదాడినియుద్ధ చర్యగానే

(మొదటి పేజీ తరువాయి)

దీని ద్వారా, ఉగ్రవాదానికి ప్రతిగా కేవలం చట్టపరమైన చర్యలే కాకుండా, అవసరమైతే సైనిక శక్తితో బదులిస్తామని భారత్ తేల్చిచెప్పింది. ఈ సిద్ధాంతపరమైన మార్పుతో, సరిహద్దు ఉగ్రవాదానికి పాల్పడితే రాజకీయంగా, దౌత్యపరంగా, సైనికపరంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని భారత్ స్పష్టం చేసింది.గత మూడు రోజులుగా రాత్రి సమయాల్లో ఉత్తర భారతదేశంలోని పలు సైనిక స్థావరాలు, పౌర నివాసిత ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడులకు తెగబడుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరిక ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, భారత పటిష్టమైన వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను పూర్తిగా అడ్డుకోగలిగింది.రెండు వారాల క్రితం జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ సంబంధిత ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో 26 మంది పర్యాటకులు మరణించిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటనకు ప్రతిస్పందనగా, భారత్ పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై ఖచ్చితమైన క్రూయిజ్ క్షిపణులతో దాడులు నిర్వహించింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి.

పాకిస్థాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం పూర్తిగా షరతులతో కూడుకున్నదని, ఉగ్రవాదంపై తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని భారత ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. సింధు జలాల ఒప్పందం నిలిపివేత సహా పొరుగుదేశంపై తీసుకుంటున్న దౌత్యపరమైన చర్యలు కొనసాగుతాయని తేల్చిచెప్పాయి. కాల్పుల విరమణ కోసం పాకిస్థానే చర్చలు ప్రారంభించిందని ఈ వర్గాలు తెలిపాయి.

శనివారం కాల్పుల విరమణ ప్రకటించిన అనంతరం, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, ఉగ్రవాదం విషయంలో భారత్ రాజీపడదని, ఈ వైఖరి మారదని స్పష్టం చేశారు.

ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) మధ్య జరిగిన చర్చల అనంతరమే కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిత్వం వహించారని ప్రకటించినప్పటికీ, పాక్ డీజీఎంఓ భారత డీజీఎంఓకు ఫోన్ చేసి ఒప్పందం కుదుర్చుకున్నారని మిస్రీ వివరించారు.పహల్గామ్‌లో 26 మంది మృతి చెందిన ఉగ్రదాడి తర్వాత భారత్ పలు దౌత్యపరమైన చర్యలు ప్రకటించింది. ఇందులో భాగంగా సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇది కొనసాగుతుందని, ప్రస్తుత కాల్పుల విరమణ కేవలం సైనిక చర్యలకు మాత్రమే పరిమితమని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఆరు దశాబ్దాల నాటి ఈ ఒప్పందం ద్వారా సింధూ నదీ వ్యవస్థలోని జలాల పంపకం జరుగుతోంది. సట్లెజ్, బియాస్, రావి నదుల నుంచి సుమారు 33 మిలియన్ ఎకరాల అడుగుల (ఎంఏఎఫ్) నీటిని భారత్ నిరంతరాయంగా వినియోగించుకోవడానికి, పశ్చిమ నదులైన సింధు, జీలం, చీనాబ్ నుంచి సుమారు 135 ఎంఏఎఫ్ నీటిని పాకిస్థాన్ వాడుకోవడానికి ఈ ఒప్పందం వీలు కల్పించింది.

## అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు



(మొదటి పేజీ తరువాయి)

పోటీపడుతున్నారు. భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సిఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. యుద్ధం నేపథ్యంలోనే దూరంగా ఉంటున్నట్లు ఆయన కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన డిన్నర్‌ను కూడా రద్దు చేసినట్టుగా తెలిసింది. ఇండో,- పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని, లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈనెల 31వ తేదీ వరకు నగరంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా ఈ పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు- చేస్తోంది. జూన్ 1వ తేదీన హైటె-క్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగనుండగా 120 దేశాలకు చెందిన సుందరీమణులు ఈ పోటీ-ల్లో పాల్గొంటున్నారు.

## దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకం..



**భద్రాద్రి కొత్తగూడెం , మే10(జర్నలిస్ట్ వార్త):** దొరల పాలన కోసం ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు దోపిడీదారులంతా ఏకమవుతున్నారని.. తస్మాత్ జాగ్రత్త అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దోపిడీదారుల మాటలు నమ్మకండి వారిని దూరంగా ఉంచి ఇందిరమ్మ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసుకుందామని అన్నారు. 'కెసిఆర్.. నువ్వు నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం, రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా'? అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా ఫామ్‌హౌస్‌లో పడుకొని అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి బిఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పీల్చి పిప్పి చేశారని, ఆ పాలన నుంచి విముక్తి కోసమే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు.

రూ.7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ గానీ, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్‌పి వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదని అన్నారు. వద్దు మొర్రో అని అంతా చెప్పినా వినకుండా రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కాస్త కూలిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి, బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కెసిఆర్ కుటుంబం మాట్లాడుతోందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం..కెసిఆర్‌కు ఇది కనబడడం లేదా ? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అని పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ తాము అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని అన్నారు. పదేళ్ల పాటు పాలించిన కెసిఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి వంటి ఏ పథకాన్ని కూడా తాము ఆపలేదని స్పష్టం చేశారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నామని అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందని అన్నారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ.21,500 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, కెసిఆర్‌కి ఇది కనబడడం లేదా అన్నారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే.. మహిళలని చూడకుండా గత ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టిందని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్‌కర్నూలు జిల్లా, అచ్చంపేటలోని చెంచు కాలనీలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నామని వివరించారు. ఈ పథకం కింద రూ.12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉందని, అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఎంఎల్ఏలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

### రక్షణ దళాలకు స్థైర్యం కలిగించాలని అమ్మవారికి మొక్కులు -బషీర్ బాగ్ కనకదుర్గమ్మ ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు

**హైదరాబాద్, , మే10(జర్నలిస్ట్ వార్త):** పాకిస్తాన్ చేసిన అరాచకాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ గట్టిగా సమాధానం చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. నరేంద్రమోదీ నాయకత్వంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి గట్టిగా భారత ఆర్మీ జవాబు చెప్పిందని అన్నారు. భారత సైనికులు ధైర్యంతో, సాహసంతో వీరోచితంగా పాకిస్తాన్‌లోని 9 ప్రాంతాల్లో ఉగ్రవాదుల శిక్షణా కేంద్రాలు, ఉగ్రవాదుల ఇండ్లను మట్టు-బెట్టారని చెప్పారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు వ్యతిరేకంగా భారత సైన్యం వీరోచితంగా పోరాటం చేస్తోందని అన్నారు. భారతదేశం మీద జరిగిన ఉగ్రవాదుల దాడికి గానూ పాకిస్తాన్ క్షమాపణ చెప్పాల్సింది పోయి.. మన దేశంలోని చాలా ప్రాంతాల్లో, పౌర నివాసాలపై, సైనికులకు సంబంధించిన కేంద్రాలపై దాడులు చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల నిర్మూలన లక్ష్యంగా పోరాటం చేస్తున్న భారత సైనికులకు ఆత్మస్థయిర్యం, శక్తి, విజయం కలగాలని శనివారం బషీర్‌బాగ్ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో భారతదేశానికి మద్దతుగా భక్తులు నినాదలు చేశారు. జై శ్రీ రామ్.. జై రామ్ లక్ష్మణ్ జానకి.. జై బోలో హనుమాన్‌కి.. జై భవానీ.. జై శివాజీ నినాదాలతో




ఆలయ పరిసరాలు మార్మోగాయి. దేశ భద్రత కోసం పోరాడుతున్న యోధుల రక్షణకు అమ్మవారి ఆశీర్వాదం కలగాలని కిషన్‌రెడ్డి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పహల్గామ్‌లో అమాయకులైన 26 మంది భారత పౌరులను పాకిస్తాన్ ఉగ్రవాదులు అత్యంత కిరాతకంగా కాల్చిచంపారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చాలా సంవత్సరాలుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని పాకిస్తాన్ కుయుక్తులు పన్నుతోందని ధ్వజమెత్తారు. మన దేశ సమగ్రత, సమైక్యతను దెబ్బతీయాలని, దేశ అభివృద్ధిని అడ్డుకోవాలని పాకిస్తాన్ చాలా ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. గతంలో భారత సైనికులు, పౌరులను కిరాతకంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు హత్యచేశారని మండిపడ్డారు. హైదరాబాద్‌లో కూడా లుంబినీ పార్కు, కోఠిలోని గోకుల్ చాట్, దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయ పరిసరాల్లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరిపి చాలామందిని పొట్టనబెట్టు-కున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అమాయకులైన ప్రజలపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులు జరుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. మన దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు కులాలు, మతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా అందరూ ఏకమై ముక్తకంఠంతో పాకిస్తాన్ దుశ్చర్యలను ఖండిస్తున్నారని చెప్పారు. భారత సైనికులకు అండగా నిలబడ్డారని తెలిపారు. దేశ భద్రత కోసం పోరాటం చేస్తున్న భారత సైనికులకు మద్దతుగా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతి గ్రామం, మండలం, జిల్లాలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, సామూహిక ర్యాలీలు నిర్వహించాలని తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత సైనికులకు మరింత ఆత్మస్థైర్యం కల్పించేలా ప్రజలు సంఘీభావాన్ని తెలియజేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్




**వేంసుర్/మే 10(జర్నలిస్టు వార్త):** వేంసూరు మండలం భీమవరం గ్రామంలో సుమారుగా 200 మంది ఉపాధి హామీ కూలీలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ పాకెట్లు, బిస్కెట్లు, అరటి పండ్లు రెండు కూలింగ్ వాటర్ క్యాన్లు ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనిచేసే కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి,పని ప్రదేశంలో నీడ, మంచినీరు,ఫస్ట్ ఎయిడ్ కిట్లు దగ్గరలో ఉంచుకోవాలన్నారు. వేసవిలో ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు,పని సమయంలో నీడ ఉండేలా చూసుకోవాలని సూచించారు. తగినంత నీరు అందుబాటులో ఉంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





**అశ్వరావుపేట/మే10(జర్నలిస్ట్ వార్త):** గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లు అన్నారు. శనివారంఅశ్వారావుపేట నియోజకవర్గంలో అచ్యుతాపురం తిరుమలకుంట కావడిగుండ్ల పార్కలగండి గ్రామాలలో నూతనంగా నిర్మించబోయే విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభోత్సవ ఆవిష్కరణలు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నారంవారిగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నూతన సబ్‌స్టేషన్ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సదుపాయం లభించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు జిల్లా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ,వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు సమర్పిస్తున్న రైతులు

### - దరఖాస్తులను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్






**వర్ధన్నపేట/మే 10(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, నల్లబెల్లి గ్రామాలలో భూ భారతి సదస్సులు నిర్వహించారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వర్ధన్నపేట లో పర్యటించి భూ సమస్యలపై రైతులు చేస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కలెక్టర్ అన్నారు.ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తహశీల్దార్ విజయ్ సాగర్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ల్యాబర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పరిశీలించి, సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి

### - పరామర్శించి ధైర్యం చెప్పిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ/మే 10(జర్నలిస్ట్ వార్త):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ, డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలం అనిల్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. వారి వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తంగెళ్ళపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, గొర్రె కిరణ్, శ్రీపాద సతీష్, శ్రీరాం, తోకల జగన్, వీసం సురేందర్ రెడ్డి, చంటి రెడ్డి, జన్ను రవీందర్, భగత్, శ్రీను, యూత్ నాయకులు సౌరం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా లోని ప్రముఖ ప్రైవేట్ హాస్పటల్ కు షోకజ్ నోటీస్..?



**వైరా/మే10(జర్నలిస్ట్ వార్త):** జిల్లాలో ఆయన ఒక మండలానికి ప్రభుత్వం నుండి తీసుకుంటున్న మెడికల్ ఆఫీసర్. ఆయన ప్రభుత్వం నుండి తీసుకొని ప్రతి పైసాకు విధేయుడుగా ఉండడం కోసం అర్ధరాత్రి కూడా డ్యూటీ చేస్తుంటాడు అనే మంచి పేరు ఆయనకే సొంతం అంటుంటారు విమర్శికులు. ప్రభుత్వం మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పేద ప్రజలకు నాణ్యమైన ఆధునిక వైద్యం ప్రభుత్వం అందట్లేదని అభిప్రాయ పడ్డాడో ఏమో తెలియదు కానీ ఆయనే సొంతంగా విధులు నిర్వహిస్తున్న మండల నడిబొడ్డున ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు రాకున్నా నిబంధనలతో నాకేంటి వ్యవహారం నడిపించారు ఓ ప్రముఖ ఆఫీసర్. దీనికి స్పందించిన అధికారులు. ఈనెల 5వ తారీఖున ప్రముఖ తెలుగు దినపత్రిక లో కాసులు కోసం కానుపులు వ్యాపారం. అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తనిఖీలు నిర్వహించి శుక్రవారం షోకాస్ నోటీసులు అందినట్లు విశ్వసినియ సమాచారం. వైరా మండల కేంద్రంలోని పేరుగాంచిన ఓ ప్రముఖ మల్టీస్పెషల్టి హాస్పిటల్ లో నిబంధనలకు వ్యతిరేకంగా పరిమితి కి మించి సిజేరియన్లు చేస్తున్నారని కథనం ప్రచురితమవడంతో స్పందించిన అధికారులు తనిఖీ చేయగా సాధారణ ప్రసవాల కంటే సిజేరియన్లకు ప్రాముఖ్యత కల్పించడం. అగ్ని ప్రమాద నిరోధక చర్యలు. ధరల పట్టిక ఆన్లైన్ నమోదు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై షోకాస్ నోటీసులు అందినట్లు సమాచారం .

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






**వరంగల్/మే 10(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహశీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహశీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన బొజ్జన్న చెరువు కట్ట రహదారి



**రాయపర్తి/మే10(జర్నలిస్ట్ వార్త):** మహబూబ్ నగర్ బొజ్జన్న కుంట చెరువు కట్ట రహదారి పై వాహన ప్రయాణం ప్రమాదకరంగా మారిందని గ్రామస్తులు బాధపడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. రాయపర్తి మండల కేంద్రానికి అతి సమీపంలో ఉండే మహబూబ్ నగర్ గ్రామానికి వెళ్లాలంటే సింగిల్ రోడ్డు కారణంగా, గుంతల మాయమైపోయిన రోడ్డుతో వాహనదారులు భయభయంగానే ప్రయాణిస్తున్నారని తెలుపుతున్నారు. బొజ్జన్న కుంట చెరువు కట్ట సుమారు కిలో కిలోమీటర్ ఉంటుందని,కట్టపై గతంలో సింగిల్ బీడీ రోడ్డు నిర్మించారు.కానీ కాలక్రమేన బిటి రోడ్డు గుంతల మయమైపోయింది. ఇరుకైన కట్టపై రోడ్డు గుంతలుగా ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక వాహనం వెళ్తుంటే మరో వాహనం పక్కనుండి వచ్చే అవకాశం లేకుండా పోయింది. స్కూల్ బస్సులు, డీసీఎంలు, లారీలు వచ్చినప్పుడు పక్కనుండి ద్విచక్ర వాహనం వెళ్లే పరిస్థితి కూడా ఉండడం లేదని గ్రామస్తులు బాధపడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రమాదాలు జరగ ముందే స్పందించి బొజ్జన్న కుంట చెరువు కట్టపై డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## కడపలో జరగబోయే మహానాడు సభ విజయవంతం చెయ్యాలి

### -ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం




**మధిర/మే10(జర్నలిస్ట్ వార్త):** కడపలో జరగబోయే మహానాడు నాడు సభ విజయవంతం చెయ్యాలని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,మధిర నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య అన్నారు. శనివారంమధిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆఫీసు లో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన మధిర నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీతయ్య , రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, మధిర టౌన్ బాధ్యులు మల్లాది హనుమంతరావు, మధిర రూరల్ మండలం బాధ్యులు మార్నిడు పుల్లారావు, సమక్షంలో వార్డు కమిటీలు గ్రామ కమిటీలు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ, ఈ నెల 27, 28 తేదీల్లో కడపలో జరగబోయే మహానాడు నాడు సభకి జిల్లాలోని అన్ని కమిటీలను పూర్తిచేసుకుని, కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ టీడీపీ బాధ్యులు వేమూరు సునీల్, పట్టణ ముఖ్యులు చెరుకూరి కృష్ణారావు, వంగాల రామకోటి,గడ్డం రమేష్, చావాశివాజీ, వాసిరెడ్డి నాగేశ్వరావు, మన్నేపల్లి రత్నకుమారి, కోనేరు రాణి, అంగడాల పార్వతి, స్వాతి, గద్దల ప్రకాష్ రావు, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, జమ్ముల కోటేశ్వరరావు, పోతినేని కోటేశ్వరరావు, కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీ కొట్టిన బొలెరో వాహనం

- జరిగిన ప్రమాదంలో మహిళ మృతి
- మరో ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలు




**రాయపర్తి/మే 10(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలం జయరాం తండా సమీపంలో రోడ్డు ప్రమాదం సంభవించి శనివారం ఓ మహిళ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం ఆటోను ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు మహిళలు గాయపడ్డారు. చికిత్స నిమిత్తం హుటాహుటిన వారిని అంబులెన్స్ ద్వారా వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. జరిగిన ప్రమాదంలోనే లావుడ్య బిచాని అనే మహిళ మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్ర గాయాలు కావడంతో వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు ప్రాథమిక వైద్య చికిత్స అందించి, వరంగల్ ఎంజీఎం తరలించినట్లు సమాచారం. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైన్యానికి చిన్నారుల వందనం

- వికాస తరంగిణి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు



**వరంగల్/మే 10(జర్నలిస్ట్ వార్త):** భారతీయుల క్షేమం కోసం తమ ప్రాణాలని సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులు అభివందనాలు తెలియజేశారని వికాస తరంగిణి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు రాధాకృష్ణ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులు గత కొద్ది రోజులుగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భావి తరాలు బాగుండాలని అద్భుతమైనటువంటి పోరాటం చేస్తున్న సైనికులకు సెల్యూట్ చేస్తూ, నినాదాలు చేశారు. దేశభక్తి పాటలు పాడుతూ, దేశ ప్రజల కోసం వీరమరణం పొందిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులలో ఆధ్యాత్మిక చింతన, దేశభక్తిని నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రజ్ఞ టీచర్లు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన ఎస్సై రామారావు



**వైరా/మే10(జర్నలిస్ట్ వార్త):** వైరా మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా నియమితులైన పుప్పాల రామారావు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోవైరా నియోజకవర్గం ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ మర్యాదపూర్వకంగ కలిసి పుష్ప గుచ్చం అందజేశి, శాలువాతో సతకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ,గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరావు ,కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డె నారయణరావు ,నియోజకవర్గం మాజీ యూత్ అధ్యక్షులు పమ్మి అశోక్ , తదితరులు ఉన్నారు.





# శుభకార్యాల్లో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర




భూపాలపల్లి/మే 10(జర్నలిస్ట్ వార్త): నియోజకవర్గంలోని వివిధ గ్రామాలల్లో జరిగిన శుభకార్యాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామంలో గూడ నరేష్ కుమారుడి పుట్టినరోజు వేడుకలు, లక్కర్సు మల్లయ్య కుమారుడి వివాహ వేడుకలు, మండలంలోని రూపిరెడ్డిపల్లి గ్రామంలో గుర్రాల రవి కుమారుడి రిసెప్షన్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరుపల్లిలో కలువల రవి కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. వారి వెంట భూపాలపల్లి నియోజకవర్గ, మండలాల పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# ప్రగతిచక్రం అవార్డులు అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులు

-అభినంధించిన డిపో మేనేజర్ ప్రసున లక్ష్మి



**నర్సంపేట మే 10 (జర్నలిస్ట్ వార్త):** ప్రగతిచక్రం అవార్డులను నర్సంపేట డిపో ఉద్యోగులు అందుకోగా డిపో మేనేజర్ ప్రసున లక్ష్మి అభినంధించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రిజియన్ మేనేజర్ విజయభాను ఆధ్వర్యంలో నాల్గవ త్రైమాసిక ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం తొర్రూర్ డిపో లో నిర్వహించడం జరిగింది. నర్సంపేట డిపో కి చెందిన ఉద్యోగులు హరిసింగ్, ఎన్ ఎన్ రావ్, ఎస్ ఎస్ పాణి,పి వి రావ్, మహేష్ లు ఇందన పొదుపు, ఎక్కువ ఆదాయం తీసుకువచ్చిడిపో ఆధాయానికి కృషి చేసినందుకు ఆర్ఎం మెమెంటో, క్యాష్ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి మాట్లాడుతూ అవార్డులు అందుకున్న నర్సంపేట డిపో ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసి మిగతా ఉద్యోగులు కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ ఆర్ ఎం(ఓ, ఎం)భానుకిరణ్, మహేష్ కుమార్, నర్సంపేట డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, ఎం. ఫ్ ప్రభాకర్ సేఫ్టీ వార్డెన్ బాబు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# సరస్వతి పుష్కరాల ఏర్పాట్లకు సర్వం సిద్ధం

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/మే10(జర్నలిస్ట్ వార్త):ం** సరస్వతి పుష్కరాల ఏర్పాట్లకు సర్వం సిద్ధంగా ఉందనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సరస్వతి పుష్కరాల ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలుండటంతో శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జాన దీపం, స్టాళ్లు, పుష్కర స్నానాలు ఆచరించే నది ప్రాంతం, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లు వంటి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కొద్ది రోజులు. మాత్రమే సమయం ఉన్నందున రేయింబవళ్లు పనులు జరగాలని అధికారులను కాంట్రాక్టర్లు ను ఆదేశించారు. సరస్వతి మాతా విగ్రహం పూలతో ముస్తాబు చేయాలని సూచించారు. పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని, భక్తులు నదిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ పనులన్నింటిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే నిరంతరం పర్యవేక్షిస్తూ, అధికారులకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందిశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సరస్వతి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హాస్టల్ గదిలో ఉరి వేసుకొని బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

**రంగారెడ్డి , మే10(జర్నలిస్ట్ వార్త):**
రంగారెడ్డి జిల్లా, గురునానక్ యూనివర్సిటీలోని ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని హాస్టల్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, సహచర విద్యార్థుల కథనం వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, కురనవెళ్ళి గ్రామానికి చెందిన అల్లూరి కిట్టమ్మ=శశిరెడ్డి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆయన భార్య ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారు. వీరి పెద్ద అమ్మాయి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో బిఎస్‌సి నర్సింగ్ కోర్సు చదువుతోంది.రెండో కుమార్తె భావన (22) ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ యూనివర్సీటీలోని ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతోంది. ఉన్నట్టు ఉండి భావన శనివారం ఉదయం 10 గంటలకు హాస్టల్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న హాస్టల్ వార్డెన్‌లో పోలీసులకు, ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా, భావన స్నేహితుడు ఆమె ప్రేమను నిరాకరించడంతో బలన్మరణానికి పాల్పడి ఉంటుందని పలువురి అనుమానం.

# పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

- వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర





**భూపాలపల్లి/మే 10(జర్నలిస్ట్ వార్త):** శాయంపేట మండలం కొప్పుల గ్రామంలో శనివారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలను ఘనంగా పురస్కరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు డప్పు చప్పులతో స్వాగతిస్తూ ఘన స్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దమ్మతల్లి వారి ఆశీస్సులు, దీవెనలతో మెండుగా లభించి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. కొప్పుల గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో కొప్పుల పెద్ద గ్రామం అన్నారు. గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానికులు, అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో తల్లి, కుమార్తె మృతి



**కామారెడ్డి , మే10(జర్నలిస్ట్ వార్త):**
కామారెడ్డి జిల్లా, జుక్కల్ మండలం, గుల్ల తండాలో శనివారం తెల్లవారుజామున విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం.. గుల్ల తండాకు చెందిన చవాన్ శంకాబాయి (36), ఆమె కుమార్తె చవాన్ శివాని (14) ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గాలి కోసం కూలర్ పెట్టుకున్నారు. ప్రమాదవశాత్తు నిద్రలో శివాని కాలు కూలర్ నీటిలో పడటంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పక్కనే ఉన్న తల్లికి సైతం విద్యుత్ ప్రవహించడంతో ఆమె కూడా మృతి చెందింది. వారి కుమారుడు ప్రతీక్ బయట పడుకోవడంతో బతికిపోయాడు. తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా, తల్లి, చెల్లెలు మృత్యువాత పడటంతో విషయాన్ని చుట్టుపక్కల వారికి తెలిపాడు. విద్యుత్‌ను నిలిపివేశారు. కుటుంబ పెద్ద అయిన చవాన్ ప్రహ్లాద్ డ్రైవర్‌గా పని చేస్తుండటంతో ఇతర ప్రాంతాలకు వెళ్లాడు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, మరో కూతురు బంధువుల వద్దకు వెళ్లింది. ప్రమాదం జరిగిన విషయాన్ని తండావాసులు పోలీసులకు తెలిపారు. బిచ్కుంద సిఐ జగడం నరేష్, ఎస్ఐ భువనేశ్వర్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. రాత్రి సమయంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఒకేసారి విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ఆపరేషన్ కగార్‌కు సిందూర్ ఎఫెక్ట్

## తాత్కాలికంగా నిలిచిపోయిన మావోల ఏరివేత

### కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి -సరిహద్దులో వెళ్లేందుకు ఆదేశాలు

ములుగు,, **మే10(జర్నలిస్ట్ వార్త):**
ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రిప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కేంద్ర బలగాలు హుటాహుటిన వెనుతిరుగుతున్నాయి. ములుగు జిల్లాలోని వెంకటాపురం, ఆలూబాక, వీరభద్రవరం పెద్దగుట్ట పరిసరాల్లో మోహరించిన బలగాలకు రిలీవ్ ఇచ్చారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆదివారం ఉదయంలోగా భారత్- పాక్ బార్డర్‌కు బలగాలు వెళ్లనున్నాయి. కాగా.. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ కగార్ దూకుడుగా సాగుతోంది. ఆపరేషన్ కగార్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో



భారీగా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వారిలో పలువురు అగ్రనేతలు కూడా ఉన్నారు. గత కొద్దిరోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టలు పేరుతో మావోయిస్టులను ఏరివేసేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలపై సెర్చ్ కొనసాగిస్తున్నాయి. మావోయిస్ట ఆగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్ కర్రెగుట్టల్లో పెద్ద ఎత్తున కూబింగ్ కొనసాగిస్తున్నారు. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు మోహరించి ఉన్నాయి.
అలాగే కర్రెగుట్టల్లో బంకర్లను ఏర్పాటు- చేసుకుని మావోయిస్టులు ఉన్నట్లు- గుర్తించిన భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లడపడుతున్నాయి. గత కొద్దిరోజులుగా జరుగుతున్న కూంబింగ్‌లో పలువురు మావోయిస్టులు తారసపడటంతో ఎన్‌కౌంటర్లు జరిగాయి. చాలా మంది మావోయిస్టులు మరణించారు కూడా. అలాగే మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి నలుగురు గ్రౌహౌండ్స్ కానిస్టేబుళ్లు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టుల కోసం మరింతగా కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో బలగాలను వెంటనే వెనక్కి రావాల్సిందిగా కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. భారత్-పాక్ యుద్ధం నేపథ్యంలో సీఆర్పీఎఫ్ బలగాను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. దీంతో బార్డర్‌కు వెళ్లేందుకు భద్రతా బలగాలు కర్రెగుట్టలను వీడుతున్నారు.

# కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

### రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు

### సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్

వాషింగ్టన్, , **మే10(జర్నలిస్ట్ వార్త):**



భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

# సరిహద్దు ఉద్రిక్తతలతో రైల్వే స్టేషన్ల భద్రత పెంపు

హైదరాబాద్, **మే10(జర్నలిస్ట్ వార్త):**భారత్ - పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు.



ప్రయాణికుల భద్రతతో పాటు ఆస్తులపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని అన్నారు. నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌లైన సికింద్రాబాద్, కాచిగూడలో భారీగా భద్రతను పెంచినట్లు తెలిపారు. సీసీ కెమెరాల సంఖ్యను సైతం పెంచి పర్యవేక్షణ చేస్తున్నట్లు శ్రీధర్ పేర్కొన్నారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో భద్రత కారణాల దృష్ట్యా దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలను మూసి వేయడంతో రైల్వేస్టేషన్లకు ప్రయాణికుల తాకిడి పెరిగిందన్నారు. దీంతో భద్రత కోసం ప్రత్యేక బలగాలను మోహరించినట్లు- చెప్పారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నామని సీపీఆర్వో శ్రీధర్ వెల్లడించారు.
------

# పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరు

## తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్

గౌహతి, **మే10(జర్నలిస్ట్ వార్త):** పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడాన్నికాంగ్రెస్ తప్పు పట్టింది. భారత్ అభ్యంతరం చెబుతున్నా పట్టించుకోకుండా రుణం ఇవ్వడం సరికాదని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్'తో గట్టిగా బదులు తీర్చుకుంది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇలాంటి తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి ఐఎంఎఫ్ నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. దీనిపై కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ స్పందించారు. పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇవ్వడం షాక్‌కు గురి చేసిందన్నారు. 'పహల్గాం దాడి తర్వాత ÷ూఉ 1 బిలియన్ డాలర్ల రుణం ఆమోదించడం షాకింగ్‌గా అనిపించడంతో పాటు నిరాశకు గురిచేసింది. ఈ రుణం పాకిస్థాన్‌లో శాశ్వత సైనిక పాలనకు దారితీసేందుకే దోహదం చేస్తుంది' అని గౌరవ్ గొగొయ్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా ఈ విషయంపై స్పందించారు. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణానికి వ్యతిరేకంగా భారత్ ఓటు- వేయాలని ఏప్రిల్ 29న కాంగ్రెస్ డిమాండ్ చేసిందన్నారు. కానీ, భారత్ ఓటింగ్‌కు దూరంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గిందని, ఓటింగ్‌లో పాల్గొని వ్యతిరేకంగా ఓటు- వేస్తే బలమైన సందేశం వెళ్లేదన్నారు. ఈ నేపథ్యంలో అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నాయకులు జైరాం రమేశ్, పవన్ ఖేరాలకు కౌంటర్ ఇచ్చారు. వీరు పాకిస్థాన్‌కు అంతర్జాతీయ ద్రవ్య నిధి బెయిలౌట్‌పై ప్రచారంలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. తప్పుడు సమాచారంతో దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

# గ్రానైట్ పలకల లారీ బోల్తా: ముగ్గురు మృతి

గుంటూరు, **మే10(జర్నలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా పర్చూరు మండలం తిమ్మరాజుపాలెం వద్ద రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది. గ్రానైట్ పలకల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడడంతో ముగ్గురు కూలీలు చనిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను బాపట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతులు మార్టూరుకు చెందిన పాలపర్తి శ్రీను(25), తాళ్లూరి ప్రభుదాస్(37), నూతలపాడుకు చెందిన తమ్ములూరి సురేం(26)గా గుర్తించారు. మార్టూరు నంపచి గుంటూరుకు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం చోటు-చేసుకుంది.
-----

# జాతీయరక్షణ నిధికి ఒక నెల జీతం విరాళం

### స్పీకర్ అయ్యన్నపాత్రుడుప్రకటన

అమరావతి,, **మే10(జర్నలిస్ట్ వార్త):**



దేశ రక్షణ కోసం పోరాడుతున్న వీరజవాన్లకు సంఘీభావంగా తన ఒక నెల వేతనం (రూ.2,17,000) జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇస్తున్నట్లు- ఎపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉగ్రవాద నిర్మూలనలో భారత సాయుధ దళాలు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలు దేశ ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తున్నాయని అన్నారు. భారతదేశం సాయుధ దళాలు చేస్తున్న ధైర్యసాహసాలు ప్రతి భారతీయునిలో గర్వాన్ని కలిగిస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. తన నెల జీతాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చినట్లు- స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. ఈ మేరకు తన నెల జీతం రూ.2,17,000లను ఆన్ లైన్ ద్వారా జాతీయ రక్షణ నిధికి ట్రాన్స్‌ఫర్ చేసినట్లు-.. రిసిప్ట్‌ను కూడా ఆయన విడుదల చేశారు.

# అబద్దాల ప్రచారంలో ఆరితేరిన పాక్

**జనావాసాలు,ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు**

**రెండురోజులగా రెచ్చొగొట్టేలా పాక్ చర్యలు**

**భారత్ ప్రతిదాడులు మాత్రమే చేస్తోంది**

**నియంత్రన రేఖ వెంబడి కాల్పులకు తెగబడుతున్న పాక్**

**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రక్షణశాఖ**

న్యూఢిల్లీ,, **మే10(జర్నలిస్ట్ వార్త):** పాకిస్తాన్ అబద్దాలు ప్రచారం చేస్తూనే..జనావాసాలు, ప్రార్థనా మందిరాలు లక్ష్యంగా దాడులు చేస్తోందని, అయితే వీటిన భారత్ దళాలు తిప్పికొట్టాయని భారత రక్షణశాఖ వెల్లడించింది. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఆపరేషన్ సింధూర్‌పై ఢిల్లీలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం జరిగిన ఈ మీడియా సమావేశంలో మిస్త్రీ మాట్లాడుతూ.. ' గత రెండు రోజుల నుంచి పాకిస్తాన్ రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తోంది. పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు భారత్ కేవలం ప్రతిస్పందిస్తోంది. పాకిస్తాన్ దాడులను అడ్డుకుంటోంది.. తిప్పికొడుతోంది' అని అన్నారు. అనంతరం కల్నల్ సోఫియా ఖురేషి మాట్లాడుతూ.. ' పశ్చిమ భాగం వైపు పాకిస్తాన్ దాడులకు పాల్పడుతోంది. భారత సైనికులు లక్ష్యంగా డ్రోన్లు, లాంగ్ రేంజ్ ఆయుధాలతో దాడులు చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కూడా కాల్పులకు తెగబడుతోంది. మిస్సైల్స్‌తో కూడా దాడులకు



ప్రయత్నించింది. వాటిని ఆర్మీ విజయవంతంగా ధ్వంసం చేసింది. భారత ఏయిర్ బేస్‌లపై దాడులకు యత్నించింది. ఉదమ్ పూర్, పఠాన్ కోట్, ఆదమ్ పూర్‌లతో పాటు- మరికొన్ని చోట్ల కాల్పులకు తెగబడింది. పలువురు సైనికులు గాయపడ్డారని అన్నారు. వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ మాట్లాడుతూ.. పాకిస్తాన్ తప్పుడు ప్రచారాలు చేస్తోంది. ఇండియన్ ÷ూ-400 సిస్టమ్‌ను.. సిర్సా, సూరత్ ఘర్‌లోని ఏయిర్ ఫీల్డ్స్‌ను ధ్వంసం చేసినట్లు- ప్రచారం చేస్తోంది. పాకిస్తాన్ చేస్తున్నవన్నీ తప్పుడు ప్రచారాలు. అందులో ఎలాంటి సందేహం లేదు' అని అన్నారు. పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోందని ఆర్మీ ప్రతినిధి సోఫియా ఖురేషీ పేర్కొన్నారు. పశ్చిమ సరిహద్దుల్లో పాక్ నిరంతరం దాడులు చేస్తోంది. డ్రోన్లు, దీర్ఘశ్రేణి ఆయుధాలు, లాయిటరింగ్ మ్యూనిషన్, ఫైటర్ జెట్లను వాటి.. భారత మిలిటరీ స్థావరాలపై దాడులు చేస్తోంది. చాలా ముప్పులను భారత్ తిప్పికొట్టింది. కానీ, 26 చోట్ల పాక్ ఆయుధాలు గగనతలంలోకి చొచ్చుకొచ్చాయి. అవి ఉధంపుర్, భుజ్, పఠాన్‌కోట్, భటిండా వాయుసేన స్థావరాల్లోని పరికరాలను దెబ్బతీసి, సిబ్బందిని గాయపర్చాయి. తెల్లవారుజామున 1.40 సమయంలో పాక్ హైస్పీడ్ మిసైల్స్‌తో పంజాబ్‌లోని వాయుసేన స్థావరాలపై దాడులు చేసింది. శ్రీనగర్, అవంతిపుర, ఉధంపుర్‌లో వైద్య కేంద్రాలపై దాడి చేసింది. ఇది రెచ్చగొట్టే చర్య అని కచ్చితంగా తెలుస్తోంది. దీనికి తగినట్లు ప్రతిస్పందిస్తూ.. భారత దళాలు పాక్‌లోని మిలిటరీ స్థావరాలు, రాడార్లు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రాడార్లపై దాడులు చేసింది. వీటిల్లో రఫీకీ, మురిద్, చక్లాల, రహిమ్ యార్ ఖాన్, సుక్కుర్, చునియాన్ స్థావరాలు ఉన్నాయి. ఫైటర్ జెట్లతో అత్యంత కచ్చితంగా లక్ష్యాలు ఛేదించే ఆయుధాలు వాడి ఈ దాడులు నిర్వహించాము. పస్రూర్‌లో రాడార్ కేంద్రం, సియాల్ కోట్‌లోని ఏవియేషన్ బేస్‌ను ధ్వంసం చేశాము. ఈ దాడుల సందర్భంగా పౌరులు ప్రాణాలు పోకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాం.
పాక్ సైన్యం సరిహద్దుల దిశగా కదులుతోంది. ఇది పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదకర చర్యని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని వ్యోమికా సింగ్ అంతర్జాతీయ మీడియా కోసం ఆంగ్లభాషలో వెల్లడించారు. భారత స్థావరాలు సురక్షితంగా ఉన్నాయని టైమ్ స్టాంప్‌లు ఉన్న వీడియోలు, ఫొటోలను ప్రదర్శించారు.
విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ శిర్సా, సూరత్‌ఘర్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశామని పాక్ చెప్పడం పూర్తిగా తప్పు. దీంతోపాటు- ఆదంపుర్‌లోని ఎస్-400 , బ్రహ్మోస్ మిసైల్ డిపో, పలుచోట్ల ఎయిర్‌ఫీల్డ్‌లను ధ్వంసం చేసినట్లు- తప్పుడు ప్రచారాలు చేస్తోందన్నారు.

# లండన్ మేడమ్ టుస్సాడ్స్‌లో రామ్ చరణ్ మైనపు విగ్రహం

**స్వయంగా ఆవిష్కరించిన గ్లోబల్ స్టార్**

**విగ్రహంలో చరణ్ పెంపుడు కుక్క రైమ్**

**ప్రభాస్, అల్లు అర్జున్ తర్వాత మూడో టాలీవుడ్ నటుడిగా రికార్డ్**

**కుటుంబ సమేతంగా లండన్‌లో చరణ్**

, **మే10(జర్నలిస్ట్ వార్త):**
ప్రముఖ నటుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిని చేర్చుకున్నారు. లండన్‌లోని ప్రఖ్యాత మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఆయన తన మైనపు విగ్రహాన్ని నేడు ఆవిష్కరించారు. ఈ ఘనత సాధించిన మూడో టాలీవుడ్ నటుడిగా చరణ్ చరిత్ర సృష్టించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, ఉపాసన కూడా పాలుపంచుకున్నారు.వివరాల్లోకి వెళితే, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో స్థానం సంపాదించడం అనేది ఏ సెలబ్రిటీకైనా అరుదైన గౌరవంగా భావిస్తారు. తాజాగా ఈ గౌరవం రామ్ చరణ్‌కు




దక్కింది. లండన్‌లో ఏర్పాటు చేసిన తన మైనపు ప్రతిమను రామ్ చరణ్ స్వయంగా ఆవిష్కరించారు.ఈ మైనపు విగ్రహంలో ఒక ప్రత్యేకత ఉంది. రామ్ చరణ్‌తో పాటు ఆయన పెంపుడు శునకం 'రైమ్' ప్రతిరూపాన్ని కూడా మ్యూజియం నిర్వాహకులు తీర్చిదిద్దారు. చరణ్ తన పెంపుడు కుక్కతో కలిసి వేదికపైకి వెళ్లి, సోఫాలో ఆసీనులైనట్లుగా ఉన్న తన మైనపు విగ్రహాన్ని ఆవిష్కరించడం విశేషం. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఇప్పటికే ఈ మ్యూజియంలో టాలీవుడ్ నుంచి ప్రభాస్, అల్లు అర్జున్‌ల మైనపు విగ్రహాలు కొలువై ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కూడా ఈ జాబితాలో చేరడంతో, తెలుగు సినిమా ఖ్యాతి మరింత పెరిగిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు రామ్ చరణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.
ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఓ ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటిస్తున్నారు. ఉత్తరాంధ్ర గ్రామీణ క్రీడల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా

# రోగులకు అండ సీఎం సహాయ నిధి.



హైదరాబాద్: , మే10(జర్నలిస్ట్ వార్త):
నేడు వైద్యం ఖరీదైంది పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్యానికి గురైతే ఆసుపత్రి ఖర్చులు తలకు మించి భారంగా మారుతున్నాయి ఇలాంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో అండగా నిలుస్తోంది. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన తర్వాత మరింత మెరుగైన వైద్యం అవసరమైన మందుల ఖర్చులకు ఆర్థిక సాయం అవసరమైన సీఎంఆర్ఎఫ్ నుంచి పొందవచ్చు రోగుల చికిత్సకు అయిన ఖర్చును బట్టి సాయం అందిస్తారు. వైద్యం పొందిన ఆసుపత్రి నుంచి జారీ చేసిన పత్రాలు ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించాల్సి ఉంటుంది. చివరిగా వేసిన బిల్లు ఆసుపత్రి రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాలు డిశ్చార్జి సమ్మరీ ఇన్ పే మెంట్ బిల్లు బ్యాంకు ఖాతా పాస్ ఫోటో రేషన్ కార్డు వివరాలతో స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు లేఖతో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే సీనియార్టీ ప్రకారం 3 నుంచి ఐదు నెలలోపు రోగి పేరుతో చెక్కు పంపిస్తారు.

# సికింద్రాబాద్ లో భారీగా గంజాయి పట్టివేత



హైదరాబాద్: , మే10(జర్నలిస్ట్ వార్త):
నగరంలో నిత్యం ఎక్కడో ఒక చోట గంజాయి పట్టుబడుతూనే ఉంది. శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయి ముఠాను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారంతో దాడి చేసి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా గంజాయి సరఫరా చేస్తున్న నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుల నుంచి రూ. 1.50 లక్షల విలువైన గంజాయి.. నాలుగు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఒడిశాలో గంజాయిని కొనుగోలు చేసి సికింద్రాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ం

# డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ డాక్టర్.. హైదరాబాద్ లో ఘటన

హైదరాబాద్: , మే10(జర్నలిస్ట్ వార్త):



హైదరాబాద్ లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో వైద్యురాలిగా సేవలందిస్తున్న మహిళ డ్రగ్స్ కు బానిసగా మారడం నగరంలో కలకలం రేపుతోంది. తన వద్దకు వచ్చే రోగులకు డ్రగ్స్ హానికరమని చెప్పాల్సిన వైద్యురాలే వాటిని తీసుకోవడం విస్మయం కలిగిస్తోంది. ఒక్క సంవత్సరంలోనే సుమారు రూ.70 లక్షల విలువైన మాదకద్రవ్యాలను సదరు వైద్యురాలు తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వైద్యురాలి వ్యవహారంపై సమాచారం అందడంతో నిఘా పెట్టారు. తాజాగా రూ.5 లక్షల విలువైన డ్రగ్స్ ను డెలివరీ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ పేటలోని ఏపీఏహెచ్‌సీ కాలనీకి చెందిన మహిళా వైద్యురాలు సిటీలోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో డాక్టర్‌గా పనిచేస్తున్నారు. డ్రగ్స్ కు బానిసైన డాక్టర్.. కొన్నేళ్లుగా వాటిని వినియోగిస్తున్నారు. ముంబైకి చెందిన డ్రగ్ డీలర్ వాన్స్ టక్కర్‌ను వాట్సాప్ లో సంప్రదించి రూ.5 లక్షల విలువైన కొకైన్ కు ఆర్డర్ చేశారు. ఆన్ లైన్ లో డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయడంతో వాన్స్ తన సహాయకుడు బాలకృష్ణ రాంప్యార్ రామ్ ద్వారా కొకైన్ పంపించాడు.నగరానికి కొకైన్ తీసుకొచ్చిన రాంప్యార్.. ఆ ప్యాకెట్ ను డాక్టర్ కు అందిస్తుండగా పోలీసులు సీన్ లోకి ఎంటరయ్యారు. డాక్టర్ తో పాటు రాంప్యార్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితుల నుంచి 53 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# నీ అబద్ధం తాత్కాలికం...
## మా నిజం శాశ్వతం

**: జగన్ పై నారా లోకేశ్ ఫైర్**



హైదరాబాద్: , మే10(జర్నలిస్ట్ వార్త):
వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలను గాలికి వదిలేసి, ప్రజాధనాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా కూడా లేని సమయంలోనే, మంగళగిరి నియోజకవర్గ ప్రజల పట్ల తన బాధ్యతను గుర్తించి, వారి స్వయం ఉపాధికి చేయూతనందించేందుకు వ్యక్తిగత నిధులను వెచ్చించానని లోకేశ్ తెలిపారు. కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ అండగా నిలిచానని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ లోకేశ్ ఈ సందర్భంగా మండిపడ్డారు.“జగన్ గారూ మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023 ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచ్ లలో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచ్ లలో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే... శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం” అంటూ లోకేశ్ మండిపడ్డారు.

# “దేశమే ప్రథమం” నినాదంతో సమైక్యంగా ఉండాలి

**భారత్-పాక్ కాల్పుల విరమణపై సీఎం చంద్రబాబు**

**రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో సర్వమత సమ్మేళనం**

**భారత్-పాక్ కాల్పుల విరమణను స్వాగతించిన సీఎం చంద్రబాబు**

**ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు సంపూర్ణ మద్దతు**

**దేశ సమగ్రత విషయంలో కేంద్రానికి అండగా ఉంటామని స్పష్టీకరణ**



న్యూఢిల్లీ, , మే10(జర్నలిస్ట్ వార్త):
భారతదేశం, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడం శుభపరిణామమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ‘దేశమే ప్రథమం’ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ దేశాన్ని కాపాడుకోవాలని, సమస్యలు ఎదురైనప్పుడు భారతీయులందరూ సంఘటితంగా నిలవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచ శాంతికి ఉగ్రవాదం పెను సవాలుగా మారిందని, ఇది దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో నేడు రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వమత ప్రార్థనా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై ప్రసంగించారు.
శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు భారత్, పాకిస్థాన్ దేశాల ఆర్మీ ఉన్నతాధికారులు చర్చించుకుని కాల్పుల విరమణకు నిర్ణయం తీసుకోవడం ఒక సానుకూల పరిణామమని చంద్రబాబు అన్నారు. ఈ ప్రతిపాదన తొలుత పాకిస్థాన్ నుంచి రావడం, దానికి భారత్ అంగీకరించడం గమనార్హమన్నారు. “మన దేశానికి యుద్ధం చేయాలనే ఉద్దేశం లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది,” అని ఆయన తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు 12వ తేదీన పరిస్థితిని సమీక్షించుకుంటారని వెల్లడించారు. ఉద్రిక్తతల కారణంగా నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ ఒక తీర్మానం చేయాలని సూచించారు.“దేశ సమగ్రత పరిరక్షణకు ప్రధానమంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంపూర్ణంగా అండగా ఉంటారు” అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు అందరూ మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఉగ్రవాదంపై మన దేశం చేస్తున్న పోరాటానికి అందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. పహల్గామ్ ఘటన అనంతరం సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల్లో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయని కొనియాడారు. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారని, వారిలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ కూడా ఉన్నారని గుర్తుచేశారు. 25 ఏళ్ల వయసులోనే దేశ రక్షణ కోసం, తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని వీరమరణం పొందుతానని చెప్పి, పాకిస్థాన్‌తో జరిగిన పోరులో మురళీనాయక్ అసువులు బాశారని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు.
ఇతర దేశాలను దెబ్బతీయాలనే ఆలోచన భారతదేశానికి లేదని, అయితే మన సార్వభౌమత్వానికి భంగం వాటిల్లితే మాత్రం తీవ్రంగా ప్రతిఘటిస్తామని సీఎం స్పష్టం చేశారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే తీవ్రవాదాన్ని, ఉగ్రవాదాన్ని ఎన్నటికీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశం కోసం పనిచేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, విభిన్న సిద్ధాంతాలు ఉండవచ్చని, కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్తు దృష్ట్యా ఎప్పుడూ వెనుకంజ వేయలేదని తెలిపారు.
ఆంధ్రప్రదేశ్‌లో మత విద్వేషాలకు తావులేదని, అందుకే అన్ని మతాల ప్రతినిధులతో కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేశామని వివరించారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలను స్మరించుకుంటూ, భారతదేశం చేస్తున్న పోరాటానికి సంఘీభావం ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. సరిహద్దు రాష్ట్రాల్లో ప్రజలు బాంబుల మోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని, విద్యార్థులు స్వస్థలాలకు తిరిగి వచ్చారని గుర్తుచేశారు.

# స్వగ్రామానికి వీరజవాన్ భౌతికకాయం

శ్రీసత్యసాయి, **మే10(జర్నలిస్ట్ వార్త):**
ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థివదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు–, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో జరుగ నున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ– సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటు–ంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ– సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో



కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు– చేస్తున్నారు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు– చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటు–ంబానికి అన్ని విధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే మురళీనాయక్ కుటు–ంబాన్ని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ జన్మస్థలమైన ముంబైలో ఏర్పాటు– చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు– ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు.

# త్వరలో సీతారామ,సీతమ్మ సాగర్

హైదరాబాద్: , మే10(జర్నలిస్ట్ వార్త):
ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజె క్టు, సీతమ్మ సాగర్ మల్టిపర్పస్ ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళికలు రూపొందించుకున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఉ త్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రెండు ప్రాజెక్టులను పూర్తి చేసి 7.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పమన్నారు. శనివారం జలసౌధలో ఆ రెండు ప్రా జెక్టుల పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. నీటిపారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి పొంగులేటిశ్రీనివాసరెడ్డి, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారులు అదిత్యా దాస్ నాథ్, ఈఎన్‌సి అనిల్ కుమార్, సిఇ శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతరామ ప్రాజెక్టుకు గత ప్రభుత్వ హయాంలో నీటి కేటాయింపులు సాధించ లేక పోయిందని తెలిపారు.కేవలం 16 నెలల వ్యవధిలో కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్ల్యూసి)ని ఒప్పించి 67 టి.ఎం.సి ల



నీటిని కేటాయించుకున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు పురోగతిని గురించి మంత్రి వివరిస్తూ ఇప్పటికే మూడు పంప్ హౌస్‌ల నిర్మాణం పూర్తి కావడంతో పాటు నాలుగో పంప్ హౌస్ నిర్మాణ దశలో ఉందని వివరించారు. ఇప్పటి వరకు 97 శాతం పనులు పూర్తి అయినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. పాలేరు లింక్ కెనాల్, సత్తుపల్లి ట్రంక్ కెనాల్, ఎన్కూరు లింక్ కెనాల్ పనులు పురోగతిలో ఉన్నయని, భూసేకరణను పూర్తి చేయడంతో పాటు టన్నెల్ నిర్మణాలకు సంబంధించిన పర్యావరణ అనుమతులు త్వరితగతిన పొందేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు. అయితే ఇదే సమయంలో పనులలో జరుగుతున్న జాప్యంపై ఆయన అధికారులను సూటిగా ప్రశ్నించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రాజెక్టుల పురోగతిని పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం నాటికి భూసేకరణ పురోగతితో పాటు చెల్లింపులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. సీతమ్మ సాగర్ మల్టిపర్పస్ ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.ఈ ప్రాజెక్టు కు సంబంధించి కొన్ని పనులు అనుమతులు లేకుండానే ప్రారంభించినందుకు జాతీయ హరిత ట్రిబ్యూనల్(ఎన్‌జిటి) విధించిన రూ.53.41 కోట్ల జరిమానాను రద్దు పరిచేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఇదే ప్రాజెక్టుకు అనుసంధానంగా నిర్మిస్తున్న 282.8 మేగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సంబంధించిన ప్రతిపాదనలు జెన్ కో సంస్థకు పంపించినట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. దుమ్ముగూడెం–పాలేరు మెయిన్ కెనాల్ పూర్తికి చర్యలు తీసుకుంటున్నామని, గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని, అందుకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించుకుని పనులలో వేగవంతం పెంచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య ప్రతిపాదించిన ప్రతిపాదనలను పరిశీలనలోకి తీసుకుంటామని హామీఇస్తూ వాటి సాధ్య సాధ్యాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్
## జట్టు సారథిపై ఉత్కంఠ





రోహిత్ శర్మ టెస్టుల నుంచి రిటైర్మెంట్ ప్రకటించడంతో తదుపరి టీమిండియా టెస్టు సారథి ఎవరన్న చర్చ మొదలైంది. త్వరలో జరగనున్న ఇంగ్లండ్ సిరీస్‌లో జట్టును ముందుకు నడిపించేది ఎవరని అభిమానులు చర్చించుకుంటున్నారు. గతంలో ఆస్ట్రేలియాతో జరిగిన టోర్నీలో టీమిండియా పగ్గాలను జస్‌ప్రీత్ బుమ్రా చేపట్టాడు. అయితే, ఈసారి బుమ్రాకు బదులు గిల్, పంత్ ద్వయం జట్టుకు నాయకత్వం వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బీసీసీఐ వీరికి అవకాశం ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు సమాచారం.శు భ్‌మన్ గిల్ కెప్టెన్‌గా, వైస్ కెప్టెన్‌గా రిషభ్ పంత్ ఎంపికయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బుమ్రా స్థాయి దృష్ట్యా అతడికి వైస్‌కెప్టెన్ తగదని భావించడంతో రిషభ్ పంత్ వైపు బీసీసీఐ మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. ఇక బుమ్రాను ఫిట్‌నెస్ కష్టాలు కూడా వేధిస్తున్నాయి. దీంతో, పూర్తిస్థాయిలో అతడు సిరీస్‌కు అందుబాటులో ఉండకపోవచ్చనే అనుమానాలు ఉన్నాయి. ఇక ఓవర్సీస్‌లో పంత్ ట్రాక్ రికార్డు అద్భుతంగా ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలో అతడి యావరేజ్ 42 పరుగులుగా ఉంది. దీంతో, ఈ ఫార్మాట్‌కు అతడు తగిన వాడన్న భావన ఉంది. ఇక అనుభవజ్ఞుడైన కేఎల్ రాహుల్ అందుబాటులో ఉన్నప్పటికీ అతడికి ఇప్పటికే 33 ఏళ్ల దాటాయి. అతడి ఫార్మ్ కూడా నిలకడగా ఉండడట్లేదు. ఇక టెస్టు క్రికెట్ నుంచి తప్పుకునేందుకు విరాట్ సంసిద్ధత వ్యక్తం చేసినప్పటికీ బీసీసీఐ ఈ విషయంలో మౌనంగానే ఉంటుంది. ఇంగ్లండ్ కెప్టెన్‌గా కోహ్లీని ఎంపిక చేయాలని చూస్తోంది. తద్వారా శుభమన్‌కు అనుభవం గడిచేందుకు తగిన సమయం లభిస్తుంది. అయితే, ఈ విషయాలపై బీసీసీఐ ఇప్పటివరకూ అధికారికంగా ఎటువంటి ప్రకటనా చేయకపోవడంతో తదుపరి ఏం జరుగుతుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



# చిక్కుల్లో అంబటి రాయుడు



భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం ఐపీఎల్ మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2025నే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత రెండు దేశాల సైన్యా మధ్య వార్ నడుస్తోంది. పాకిస్తాన్ ప్రతి దుష్ట ప్రయత్నానికి భారత సైన్యం తగిన విధంగా సమాధానం ఇస్తోంది. టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా నిరంతరం దేశ సైన్యానికి ధైర్యం చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ భారత క్రికెటర్ అంబాటి రాయుడు చేసిన ఒక పోస్ట్ దుమారం రేపింది.అంబాటి రాయుడు '%శ%' లో గురువారం మే 8న ఒక పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ భారతదేశంపై డ్రోన్, క్షిపణుల దాడి చేసిన సమయంలో ఈ పోస్ట్ చేశాడు. భారత సైన్యాల వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను తప్పికొట్టాయి. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు-"జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలాని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# మేము మీతో నిలబడతాము
### భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన



ఇండియా-పాకిస్తాన్ మధ్య సరిహద్దులో ఉద్రిక్తతలు నెలకొన్న ఈ క్లిష్ట సమయంలో, భారత మహిళా క్రికెట్ జట్టు వైస్-కెప్టెన్ స్మృతి మంధాన భారత సాయుధ దళాల పట్ల తన గౌరవాన్ని, కృతజ్ఞతను హృదయపూర్వకంగా వ్యక్తపరిచారు. ప్రస్తుతం శ్రీలంకలో దక్షిణాఫ్రికా, ఆతిథ్య జట్టు శ్రీలంకతో జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో పాల్గొంటున్న ఆమె, భారత భద్రతా దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగాన్ని కొనియాడుతూ, "మేము మీతో నిలబడతాము" అనే సందేశంతో ఓ ప్రత్యేకమైన పోస్ట్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశారు. ఆమె 28 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ, దేశం కోసం జీవితాలను అంకితం చేసే సైనికుల పట్ల ఆమె చూపించిన గౌరవం అందరినీ ఆకట్టుకుంటోంది.ఇటీవల భారత రక్షణ వ్యవస్థ, పాకిస్తాన్ వైమానిక దళాలు పౌర ప్రాంతాలపై దాడి చేయడానికి చేసిన ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకుంది. ఈ క్రమంలో సైన్యం చూపించిన చాకచక్యానికి దేశమంతా హర్షం వ్యక్తం చేస్తుండగా, క్రికెట్ లో కీలక పాత్ర పోషిస్తున్న స్మృతి మంధాన కూడా తమ దేశ సైనికుల పట్ల తన మద్దతును, అభిమానం చూపిస్తూ గొప్ప ఉదాహరణగా నిలిచారు. ఆమె పోస్ట్‌లో "మన భారత సాయుధ దళాల ధైర్యం, నిబద్ధత, త్యాగానికి సెల్యూట్" అంటూ ఉద్వేగభరితంగా పేర్కొన్నారు.క్రీడారంగంలో కూడా మంధాన మంచి ఫార్మ్‌లోనే ఉన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మహిళల వన్డే ట్రై-సిరీస్‌లో ఆమె నాలుగు ఇన్నింగ్స్‌ల్లో 148 పరుగులు చేసి 37 సగటుతో నిలిచారు. ఇటీవలి దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మంధాన 51 పరుగులు చేసి భారత్‌కు విజయాన్ని అందించిన కీలక ఆటగాడిగా నిలిచారు. ఈ విజయంతో భారత జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలోకి చేరడంలో ఆమె పాత్ర ప్రముఖంగా నిలిచింది.మే 11, ఆదివారం నాడు ఈ ట్రై-సిరీస్ ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. ఫైనల్‌లో భారత్, శ్రీలంక జట్ల మధ్య తలపడి పోటీ నిర్వహించనుంది. కొలంబోలోని ప్రసిద్ధమైన ఆర్. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ ఉదయం 10:00 గంటలకు ప్రారంభమవుతుంది. మంధాన ప్రస్తుత ఫార్మ్ దృష్ట్యా, ఫైనల్‌లో ఆమె నుండి మంచి ప్రదర్శనను ఆశిస్తూ అభిమానులు ఎదురు చూస్తున్నారు.ఈ విధంగా, దేశ భద్రత కోసం విశ్వాసంతో నిలిచిన భారత సైన్యాన్ని కీర్తిస్తూ, అదే సమయంలో భారత జట్టుకు విజయాలు అందిస్తూ మంధాన ఆటతో, ఆత్మీయతతో దేశభక్తిని చాటారు.

# టెస్టులకు విరాట్ గుడ్ బై?



టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టెస్టు క్రికెట్?కు రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని కొద్ది రోజుల కిందటే బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జూన్‌లో ప్రారంభం కానున్న ఇంగ్లాండ్ పర్యటన కంటే ముందే విరాట్ టెస్టులకు వీడ్కోలు పలకాలని భావిస్తున్నాడట. తన రిటైర్మెంట్ ఆలోచనను పరిగణనలోకి తీసుకోవాలని బీసీసీఐకు విరాట్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.బీసీసీఐ కూడా దీనిపై స్పందించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే రిటైర్మెంట్ విషయంలో మరోసారి ఆలోచించుకోవాలని విరాట్‌కు సూచించిందట. ఇక త్వరలోనే ఇంగ్లాండ్ పర్యటనకు భారత్ జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించనుంది. ఈ సిరీస్‌తోనే టీమ్ఇండియా 2025- 27 వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ప్రారంభం కానుంది. ఒకవేళ విరాట్ రిటైర్మెంట్ ప్రకటిస్తే, ఈసారి ఇంగ్లాండ్‌కు వెళ్లే జట్టులో అనుభవం లేని యంగ్ ప్లేయర్లే ఉండే ఛాన్స్ ఉంది.కాగా, 36ఏళ్ల విరాట్ ఇప్పటివరకు 123 టెస్టుల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. 46.85 సగటుతో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ శతకాలు ఉన్నాయి. ఏడుసార్లు 200ం స్కోర్ సాధించాడు. ఇక 2014లో కెప్టెన్‌గా ప్రమోట్ అయ్యాడు. 68 టెస్టుల్లో టీమ్ఇండియాకు నాయకత్వం వహించాడు. ఇందులో భారత్ 40మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 17 టెస్టుల్లో ఓడగా, 11 డ్రా గా ముగిశాయి. విన్నింగ్ పర్సెంటేజీ 58.82గా ఉంది. గతేడాది టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్ అనంతరం పొట్టి ఫార్మాట్‌కు విరాట్ రిటైర్మెంట్ ఇచ్చేశాడు. అప్పట్నుంచి టెస్టు, వన్డేల్లో కొనసాగుతున్నాడు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా కూడా టీ20 నుంచి తప్పుకున్నారు. ఇక రోహిత్ శర్మ రీసెంట్‌గానే టెస్టు ఫార్మాట్‌కు కూడా గుడ్ బై చెప్పాడు. జూన్‌లో ఇంగ్లండ్ టూర్‌కు టీమిండియా వెళ్లనుంది. దీని కోసం జట్టును ఎంపిక చేసేందుకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ సన్నాహాలు చేస్తోంది. ఇంతలో రోహిత్ మొదట తప్పుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ కూడా అదే బాటలో వెళు తున్నాడు. టెస్టు ఛాంపియన్ షిప్ రేస్ మొదలుకానుంది. ఇలాంటి టైంలో ఇంగ్లండ్ టూర్‌కు కీలకమైన ఇద్దరు సీనియర్లు లేకపోవడం పెద్ద లోటు కానుంది. అందుకే రోహిత్‌ను ఎలాగో అపలేకపోయిన బీసీసీఐ, కోహ్లీనైనా ఆపాలని చూస్తున్నట్టు కనిపిస్తోంది. టెస్టుల్లో అడుగు పెట్టినప్పటి నుంచి కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. కేవలం గతేడాది నుంచి మాత్రమే కోహ్లీ ఫామ్‌లో ఉండటం లేదు. ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో చాలా ఇబ్బంది పడ్డాడు. ఐదు టేస్టులు ఆడిన కోహ్లీ కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు. పెర్త్‌లో సెంచరీ చేసి ఫామ్‌లోకి వచ్చినట్టే అనిపించుకున్నా తర్వాత మ్యాచ్‌లలో ప్రభావం చూపలేకపోయాడు. నాలుగు మ్యాచ్‌లలో కేవలలం 85 పరుగులు మాత్రమే చేశాడు. ఈ టెస్టు సిరీస్‌లో పది సార్లు అవుటైన కోహ్లీ 8సార్లు కూడా స్లిప్‌లోనే క్యాచ్ ఇచ్చిన తన బలహీతను బహిర్గతం చేసుకున్నాడు.ఇప్పటి వరకు కోహ్లీ 123 టెస్టులు ఆడాడు. అందులో 30 సెంచరీలు ఉన్నాయి. మొత్తంగా 9,230 పరుగులు చేశాడు.

# ఆయుష్ ఉన్నతి ఓటమి

న్యూఢిల్లీ: తైపీ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత యువ షట్లర్లు ఆయుష్ శెట్టి, ఉన్నతి హుడా అద్భుత పోరాటానికి తెరపడింది. గతరౌండ్లలో స్టార్ ఆటగాళ్లను చిత్తుచేసి సంచలనం సృష్టించిన ఆయుష్ సెమీఫైనల్లో అదే జోరు చూపలేకపోయాడు. ఆయుష్ 18-21, 17-21తో టాప్‌సీడ్ చో తిన్ చెన్ (తైవాన్) చేతిలో ఓడగా, మహిళల సెమీసలో ఉన్నతి 19-21, 11-21తో టొమక మియజాకి (జపాన్) చేతిలో పరాజయం పాలైంది.





# ఫేవరెట్ భారత్ శ్రీలంకతో ఫైనల్ నేడు
### మహిళల ముక్కోణపు సిరీస్



కొలంబో: బ్యాటింగ్ బలంతో సాగుతున్న భారత మహిళల జట్టు.. ముక్కోణపు వన్డే సిరీస్ టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. ఆదివారం జరిగే ఫైనల్లో ఆతిథ్య శ్రీలంకతో భారత్ తలపడనుంది. ఈ ఏడాది వన్డే వరల్డ్‌కప్ జరగనుండడంతో.. ఇరుజట్లూ ఈ టోర్నీని సన్నాహకంగా భావిస్తున్నాయి. ప్రత్యర్థితో పోల్చుకొంటే భారత్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. ముఖ్యంగా బ్యాటర్లు ప్రతీక, స్మృతి మంధాన, దీప్తి, జెమీమా ఫామ్‌లో ఉన్నారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మాత్రం శుభారంభాలను భారీస్కోర్లుగా మలచాల్సిన అవసరముంది. బౌలర్లలో స్నేహ్ రాణా, శ్రీచరణి, అమన్‌జోత్ కీలకం కానున్నారు. మరోవైపు శ్రీలంక నిలకడలేమితో ఇబ్బందులు పడుతోంది. ఆఖరి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో ఓడింది. హర్షిత సమరవిక్రమ, కెప్టెన్ చమరి ఆటపట్టు, నీలాక్షికపై బ్యాటింగ్ భారం ఆధారపడి ఉంది. అయితే, లీగ్ దశలో భారత్‌కు లంక షాకిచ్చింది. ఈ నేపథ్యంలో లంకను ఏమాత్రం తేలిగ్గా తీసుకొన్నా భంగపాటు తప్పదు.

# మే 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో 'భైరవం'




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ లీడ్ రోల్స్ లో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. ఇప్పటికే పవర్‌ఫుల్ పోస్టర్లు, యాక్షన్ తో నిండిన టీజర్, రెండు సూపర్ హిట్ సాంగ్స్ తో సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మొదటి పాట రొమాంటిక్ మెలోడీగా కాగా, రెండో సింగిల్ పవర్ ఫుల్ డివోషనల్ సాంగ్‌గా అలరించింది. దర్శకుడు విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్య సాయి ఆర్ట్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తాజాగా మేకర్స్ సినిమాకు విడుదల తేదీని ప్రకటించారు. ఈ వేసవి సీజన్‌లో పెద్ద ఆకర్షణగా మే 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో 'భైరవం' విడుదల కాబోతోంది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ముగ్గురూ కలర్‌ఫుల్ ఫెస్టివల్ వైబ్ తో కనిపించిన రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రంలో ఆదితి శంకర్, ఆనంది, దివ్య పిళ్ళై కథానాయికలుగా నటిస్తున్నారు.

# నేను హీరో అని నాకు తెలియకుండానే సినిమా

## : వెన్నెల కిశోర్



తాను కథానాయకుడిగా నటించినట్లు తనకే తెలియకుండా ఒక సినిమా పూర్తయిందంటూ హాస్య నటుడు వెన్నెల కిశోర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' చిత్రంలో వెన్నెల కిశోర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే, ఈ సినిమాలో తనే హీరో అనే విషయం తనకు ముందుగా తెలియదని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, ఈ సినిమా ప్రచార కార్యక్రమాలకు వెన్నెల కిశోర్ హాజరుకాకపోవడంపై చిత్ర బృందం స్పందిస్తూ... ఆ విషయం గురించి ఆయన్నే అడగాలని పేర్కొనడం గతంలో వార్తల్లో నిలిచింది. ఈ నేపథ్యంలో వెన్నెల కిశోర్ తాజాగా ఈ విషయంపై స్పందించారు. "ఈ సినిమాలో నేను హీరో అనే సంగతి నాకు తెలియదు. నాకు ముందుగా సినిమా కథ మొత్తం చెప్పలేదు. ఈ మధ్య నేను అలా అడగడం కూడా మానేశాను, ఎందుకంటే కొందరు కథ మొత్తం అడిగితే ఇబ్బందిగా ఫీలవుతున్నారు. అందుకే, నా పాత్ర పరిధి వరకే చెప్పమని అడిగాను, వారు చెప్పారు. ఏడు రోజుల కాల్షీట్లు ఇచ్చి, నా పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తిచేశాను. ఆ తర్వాత కొన్ని భావోద్వేగ సన్నివేశాలు జోడించాల్సి ఉందని చెప్పడంతో, వెళ్లి నటించి వచ్చాను" అని వెన్నెల కిశోర్ వివరించారు. సినిమా విడుదల సమయంలో తనే హీరో అని పోస్టర్లలో చూడటం తనకు ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు. "అసలు నాకే తెలియకుండా నన్ను హీరోగా ఎలా చేశారో అర్థం కాలేదు. నాకు కథ చెప్పినప్పుడు ఈ సినిమాలో వేరే హీరో ఉన్నాడని, అతనికి జోడీగా అనన్య నాగళ్ల నటిస్తోందని చెప్పారు. కానీ చివరికి నన్ను హీరోగా ప్రాజెక్ట్ చేస్తూ ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు. ఈ విషయం నాకు తెలియకుండానే జరిగింది" అని కిశోర్ పేర్కొన్నారు. ఒకవేళ దర్శకనిర్మాతలు తానే హీరోనని ముందుగా స్పష్టం చేసి ఉంటే, తాను కూడా ప్రచార కార్యక్రమాలకు వచ్చి ఉండేవాడినేమో అని చెప్పారు.



# దశాబ్దాల బాధకు ఇది సమాధానం : జాన్వీ

ఇటీవల జమ్మూలో చోటుచేసుకున్న ఉగ్రదాడి ఘటన దృశ్యాలు తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేశాయని ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ పేర్కొన్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో, గురువారం పాకిస్థాన్ జరిపిన డ్రోన్ దాడులు తనను తీవ్రంగా కలచివేశాయని ఆమె తెలిపారు. ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ సుదీర్ఘమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని పంచుకున్నారు. "ఇప్పటివరకు నేనెప్పుడూ అనుభవించని తీవ్ర ఆందోళన ఇది. గతంలో విదేశాల్లో ఇలాంటి దాడులు జరిగినప్పుడు శాంతియుతంగా ఉండాలని కోరుకునేవాళ్లం. కానీ, ఇప్పుడు అదే దుస్థితి మన దేశానికి వచ్చింది. భారత్ ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వదు. మనది దూకుడు కాదు... దశాబ్దాల తరబడి అనుభవిస్తున్న బాధకు ఇది సమాధానం. మనల్ని, మన భూభాగాన్ని, మన సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు మన సైనికులు నిరంతరం శ్రమిస్తున్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మనమందరం ఐక్యంగా ఉంటూ వారికి సంపూర్ణ మద్దతు అందించాలి. దాయాది దేశం సాగిస్తున్న అరాచకత్వాన్ని ఇకపై ఉపేక్షించేది లేదని, వారికి తగిన రీతిలో గట్టిగా బదులిస్తామని తెలిసొచ్చేలా చేయాలి" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఘర్షణల వల్ల అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటం తనను తీవ్రంగా బాధిస్తోందని జాన్వీ పేర్కొన్నారు. ఈ హింసాత్మక వాతావరణానికి త్వరలోనే శాశ్వతమైన ముగింపు లభించాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. మన సైనికుల కోసం తాను నిరంతరం ప్రార్థిస్తుంటానని చెప్పారు.

# డబ్బుంటే ఇండియానే బెటర్.. : నటి లయ



ఒకప్పటి ప్రముఖ సినీ నటి లయ, ప్రస్తుతం అమెరికాలో స్థిరపడినప్పటికీ, భారతదేశంపై, ముఖ్యంగా హైదరాబాద్ నగరంపై తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, హైదరాబాద్ అభివృద్ధిని చూసి తాను ఎంతగానో ముగ్ధురాలినయ్యానని, ఈ నగరం ముందు న్యూయార్క్ కూడా సరిపోదని ఆమె వ్యాఖ్యానించారు. మంచి జీవన ప్రమాణాలకు సరిపడా ఆర్థిక వనరులుంటే భారతదేశంలో ఉండటమే ఉత్తమమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా లయ మాట్లాడుతూ, "ఈసారి ఇండియా వచ్చి హైదరాబాద్‌ను చూస్తే చాలా ఆశ్చర్యం వేసింది. నగరం ఎంతగా మారిపోయిందో! ఫ్లైఓవర్లు, ఆకాశహర్మ్యాలు చూస్తుంటే అద్భుతంగా అనిపిస్తోంది. మా లాస్ ఏంజిల్స్ డౌన్‌టౌన్‌లోని నాలుగైదు పాత భవనాలతో పోలిస్తే హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది. ఒకరిని మించి ఒకరు మంచి కట్టడాలు నిర్మిస్తున్నారు. తగినంత డబ్బు ఉండి, మంచి జీవనశైలి గడపగలిగితే ఇండియా ఎప్పుడూ ఉత్తమమైన ప్రదేశం అనడంలో ఎలాంటి సందేహం లేదు" అని తెలిపారు. అమెరికాలో భారతీయ ఆహారాన్ని, ముఖ్యంగా స్ట్రీట్ ఫుడ్ అయిన పానీపూరి, నిమ్మకాయ సోడా వంటివాటిని తాను ఎంతగానో మిస్ అవుతానని ఆమె చెప్పుకొచ్చారు. తన వృత్తి జీవితం గురించి ప్రస్తావిస్తూ, 2011లో ఐటీ ఇంజనీర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించానని లయ తెలిపారు. సత్యం కంపెనీలో జీఈ క్లయింట్ కోసం పనిచేశానని, ఆ తర్వాత నాలుగేళ్ల విరామం తీసుకుని 2017లో ఒక డ్యాన్స్ స్కూల్‌ను ప్రారంభించానని చెప్పారు. "డ్యాన్స్ స్కూల్ చాలా బాగా నడిచింది. వరుసగా పోటీలు, షోలతో బిజీగా ఉండేవాళ్లం. కానీ, కోవిడ్ కారణంగా పరిస్థితులు మారాయి. ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించినప్పటికీ, గ్రూప్ డ్యాన్స్‌లకు అవసరమైన సమన్వయం కుదరడం కష్టంగా ఉండేది. దీంతో యూట్యూబ్‌లో డ్యాన్స్ వీడియోలు, ఆ తర్వాత షార్ట్స్, రీల్స్ చేయడం మొదలుపెట్టాం" అని ఆమె వివరించారు.

# సవాల్ విసిరే పాత్రలకే సై!



బాలీవుడ్ లో అనన్యా పాండే కెరీర్ మూడు పువ్వులు..ఆరు కాయలుగా సాగిపోతుంది. జయాపజయాలను బ్యాలెన్స్ చేస్తూ ముందుకెళ్తుంది. టాలీవుడ్ లో కలిసి రాలేదు కానీ, బాలీవుడ్ లో మాత్రం మంచి కెరీర్ ని బిల్డ్ చేసుకుంటుంది. ఇటీవలే 'కేసరి చాప్టర్ 2'తో మరో సక్సెస్ ఖాతాలో వేసుకుంది. ఇందులో అమ్మడి పాత్రకు మంచి పేరొచ్చింది. నటనకు ఆస్కారం ఉన్న రోల్ కావడంతోనే ఇది సాధ్యమైంది.

ఈ నేపథ్యంలో ఈ సినిమా అనన్యా పాండేలో చాలా మార్పులు తీసుకొచ్చినట్లు ఆమె మాటల్లో కనిపిస్తుంది. కథల విషయంలో ఎలా వ్యవహరించాలి? అన్నది ఈ సినిమా ఓ అవగాహన ఇచ్చిందని తెలిపింది. 'బ్యాడ్ న్యూ'జ్, 'కాల్ మీ బె' లాంటి చిత్రాల్లో ఇప్పటి వరకూ తాను చేసినవి కేవలం కామెడీ పాత్రలని... గ్లామరస్ పాత్రల్లో నటిస్తే కేవలం అనుభూతి మాత్రమే వస్తుందంది. కానీ 'కేసరి' లాంటి సినిమాలో సవాల్ విసిరే పాత్ర చేస్తే అసలైన నటి బయటకు వచ్చిందని అభిప్రాయపడింది. ఇక పై ఎలాంటి పాత్ర తీసుకున్నా? అది సవాల్ గా ఉండాలి తప్ప సునాయాసంగా ఉండకూడదంది. శక్తి వంతమైన పాత్రలు పోషించినప్పుడే ఏ నటిలోనైనా అసలైన నటి బయటకు వస్తుందని తెలిసింది. కెరీర్ కొత్తలో ఇలాంటివి తెలియక తప్పులు జరగడం సహజమైనా? ఇప్పుడున్న పోటీలో అలాంటి తప్పులు ఆరం భంలో కూడా చేయకూడదని అభిప్రాయపడింది. అలా చేస్తే అవకాశాలు రావడం కష్టమంది.

మొత్తానికి అనన్యలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో ఎంతో దూకుడుగా వ్యవరించిన అమ్మడు ఇప్పుడా దూకుడు కూడా తగ్గించింది. ప్రొఫెషనల్ కెరీర్ లోనే కాదు...పర్సనల్ కెరీర్ లోనే అనన్య లో చాలా మార్పులొచ్చాయని ఆమె ని దగ్గర నుంచి చూసే స్నేహితులు అభిప్రాయపడుతున్నారు. మార్పు మంచిదే కదా. 'లైగర్' సినిమాతో అనన్యా పాండే టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే.

# హృతిక్-తారక్ మధ్య అసలైన యుద్ధం



హృతిక్ రోషన్- ఎన్టీఆర్ ఎంత గొప్ప డాన్సర్లు అన్నది చెప్పాల్సిన పనిలేదు. అలాంటి టాప్ డాన్సర్ల మధ్య %-%వార్ 2%-%లో ఓ సాంగ్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో ఓ స్పెషల్ సాంగ్ డిజైన్ చేసా రు. మార్చిలో ఆ పాట చిత్రీకరణ జరపాలనుకున్నారు. సరిగ్గా రిహార్సల్స్ చేస్తోన్న సమయంలో హృతిక్ కాలికి గాయమైంది. దీంతో ఆ పాట చిత్రీకరణ తాత్కాలికంగా వాయిదా పడింది. తారక్ పై సన్నివేశాల చిత్రీ కరణ పూర్తి కావడంతో హైదరాబాద్ కి వచ్చేసాడు. అప్పటి నుంచి ఆ పాట చిత్రీకరణ వాయిదా పడుతుంది. ఆ పాట కోసం తారక్ మళ్లీ ముంబై వెళ్తాడని ప్రచా రం జరుగుతోంది కానీ ఇంత వరకూ అది జరగలేదు. అయితే ఈ సాంగ్ షూట్ జూన్ లో ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ప్రతిష్టాత్మక యశ్ రాజ్ స్టూడియోలోనే ఈపాట చిత్రీకరణకు సంబంధించి ఏర్పాట్లు జరుగు తున్నాయి. ఈ సాంగ్ షూట్ పూర్తయితే తారక్ పూర్తిగా రిలీవ్ అయినట్లే. మళ్లీ డబ్బింగ్ చెప్పే సమయం లోనే ముంబై వెళ్లాల్సి ఉంటుంది. అలాగే అదే నెలలో కొత్త షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు. దీంతో మొత్తం టాకీ పూర్తవుతుందని సమాచారం. ఈ స్పెషల్ సాంగ్ కోసం మూడు కోట్లు ఖర్చు చేస్తున్నారుట. యశ్ రాజ్ స్టూడియోస్ లో భారీ సెట్లు వేస్తు న్నట్లు సమాచారం. ఈ సాంగ్ పై అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి. హృతిక్ తో తారక్ తలపడం ఇదే తొలిసారి. గతంలో రామ్ చరణ్ తో కలిసి నాటు నాటు పాటకు డాన్సు చేసిన సంగతి తెలిసిందే. ఆ పాట సూపర్ హిట్ అయింది. ఆ పాటకు ఏకంగా ఆస్కార్ అవార్డు కూడా వచ్చింది. ఇప్పుడు హృతిక్ రోషన్ తో చేసే సాంగ్ అంతకు మించి హైలైట్ అవుతుందని అంచనాలున్నాయి. హృతిక్ రోషన్ ఇండి యా లోనే గ్రేట్ డాన్సర్. బాలీవుడ్ నటులంతా హృతిక్ డాన్సుకు ఫిదా అవుతుంటారు. మరి ఆయన డాన్సు గురించి తారక్ ఏమంటాడో చూడాలి.